క్లుప్తంగా

1న జీతాలు ఇవ్వాలి



నిరసన వ్యక్తం చేస్తున్న వైద్యసిబ్బంది

తుంగతుర్తి : తెలంగాణ వైద్య విధాన పరిషత్తులో పనిచేస్తున్న వైద్యసిబ్బందికి ప్రతినెలా ఒకటవ తేదీన జీతభత్యాలు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం ఏరియా ఆసుపత్రి ఎదుట సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఇన్‌చార్జ్ ఆఫీసర్ అరుణ కుమారి, కరుణాకర్, సువర్ణ, నాగమణి, కవిత, ఉపేంద్ర, సంధ్య, సుజిత, అరుణ, పూలమ్మ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

శరీరదానంతో మృత్యుంజయులు

సూర్యాపేట : ఒక వ్యక్తి మరణానంతరం తన పార్థివదేహాన్ని సదాశయంతో దానం చేయడం వల్ల శారీరకంగా మరణించినా సామాజికంగా మృత్యుంజయుడే అవుతారని సూర్యాపేట స్పందన అవయవదాన సంస్థ సభ్యులు తెలిపారు. పట్టణంలోని కస్తూరి బజారులో నివాసం ఉంటున్న నీలా రాజయ్య (74) గురువారం వయోభారంతో మరణించారు. కుటుంబ సభ్యులు అందించిన సమాచారంతో స్పందన సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు గుండా రమేష్, మిట్టకోల కోటయ్యలు స్పందించి రాజయ్య పార్థివదేహాన్ని రంగారెడ్డి జిల్లా దుండిగల్ అరుంధతి వైద్య కళాశాలకు వైద్య విద్యార్థుల పరిశోధనా నిమిత్తం అందజేశారు. ఈ సందర్భంగా మృతుడి శరీరదానమునకు అంగీకరించిన కుటుంబ సభ్యులను అభినందించారు.

సూర్యక్షేత్రంలో పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

అర్వపల్లి: మండల కేంద్రంలోని సూర్యదేవాలయంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. సూర్యక్షేత్ర వ్యవస్థాపకుడు దివంగత కాకులారపు జనార్దన్‌స్వామి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకురాలు కాకులారపు రజిత, నిర్వాహకులు పాల్గొన్నారు.


గ్రామాల అభివృద్ధే ధ్యేయం



ఫణిగిరిలో సీసీరోడ్డు పనులకు కంకర పోయిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నాగారం : గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని కాంగ్రెస్ పార్టీ ఫణిగిరి గ్రామశాఖ అధ్యక్షుడు కసిరెడ్డి రాంరెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామంలోని యాదవ కాలనీ నుంచి సూర్యాపేట–జనగామ జాతీయ రహదారి వరకు సీసీరోడ్డు నిర్మాణంలో భాగంగా కంకర పోసే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తుంగతుర్తి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఫణిగిరి గ్రామంలో సీసీరోడ్డు ఏర్పాటుకు కంకర పోయిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పానుగంటి నర్సింహారెడ్డి, నాతి వీరమల్లు గౌడ్, ఆలకుంట్ల బాలకృష్ణ, నాతి వెంకన్న, ఆలయ కమిటీ చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్, సత్తయ్య, అవిలయ్య, రమేష్, భాస్కర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

తుంగతుర్తి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం మండల నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా పి. సంతోష్, కార్యదర్శిగా పి.పుల్లయ్య, కోశాధికారిగా డి. మాధవరావు, అసోసియేట్ అధ్యక్షుడిగా బి.ఇంద్రసేనారెడ్డి, ఉపాధ్యక్షుడిగా కె.కృష్ణారెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలుగా జి.లక్ష్మమ్మ, జాయింట్ సెక్రటరీగా జి.సోమయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి. విజయమ్మ, పబ్లిసిటీ సెక్రటరీగా సీహెచ్. కర్నాకర్, జిల్లా కౌన్సిలర్లుగా జి.దాసు, పురుషోత్తంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తమవంతు కృషి చేస్తామని అన్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి



లింగమ్మ(ఫైల్)

తిరుమలగిరి : మండల కేంద్రానికి చెందిన బండారు లింగమ్మ(102) వృద్ధాప్య సమస్యలతో శుక్రవారం మృతి చెందారు. తిరుమలగిరిలో ప్రముఖ వ్యాపారస్తుడు దివంగత బండారు రామచంద్రయ్య కోడలైన బండారు లింగమ్మ ఈ ప్రాంతంలో సుదీర్ఘ కాలం జీవించిన మహిళగా గుర్తింపు పొందారు. ఆమె ఈ ప్రాంతంలో అనేక ధార్మిక కార్యక్రమాలను నిర్వహించారు.

ఉపాధిలో బోగస్ హాజరుకు చెక్!

- జాబ్‌కార్డుతో ఆధార్ అనుసంధానం
- పని ప్రదేశంలో కూలీలకు ఐరిష్ నమోదు
- ఈ–కేవైసీ పూర్తికి ఆదేశాలు



ఈ–కేవైసీ చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్

పెన్‌పహాడ్ : ఉపాధి హామీ పథకం కింద పనులు చేసే కూలీల బోగస్ హాజరుకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. జాతీయ మస్టర్ పర్యవేక్షణ వ్యవస్థ (ఎన్ఎంఎంఎస్) యాప్‌లో కూలీల వివరాలు, ఈ–కేవైసీ నమోదు చేయడం తప్పనిసరి చేసింది. ఈ విధానంలో కూలీల జాబ్ కార్డులకు ఆధార్‌ను అనుసంధానం చేయడం, వారి కనుపాపలు (ఐరిష్) నమోదుతో ఒకరికి బదులుగా మరొకరు పనికి వచ్చే అవకాశం ఉండదు. మృతుల పేర్లు నమోదు చేసే వీలుండదు. దీంతో అధిక మంది కూలీలు పనికి వచ్చినట్లు ఇష్టారాజ్యంగా మస్టర్లు రాయలేరు. మండలంలోని అన్ని పంచాయతీల్లో ఈ–కేవైసీ పనులు కొనసాగుతున్నాయి.

పెన్‌పహాడ్ మండలంలో..

మండలంలోని 29 గ్రామ పంచాయతీల్లో జాబ్‌కార్డులు 12237, ఆక్టివ్ జాబ్‌కార్డులు 8988 ఉన్నాయి. అలాగే మొత్తం 21613 కూలీలు ఉండగా ఆక్టివ్ కూలీలు 18783మంది ఉన్నారు. ఇందులో ఇప్పటివరకు 13634 మందికి ఈ–కేవైసీ పూర్తయ్యింది.

సిగ్నల్ సమస్య, సాంకేతిక ఇబ్బందులు..

ఈ–కేవైసీ ప్రక్రియ ప్రారంభమై దాదాపు వారం రోజులు గడుస్తున్నప్పటికీ ఇప్పటి వరకు మండలంలో 70శాతం మాత్రమే వివరాల నమోదు పూర్తయ్యింది. సిగ్నల్స్‌లో అంతరాయం కారణంగా ఈ–కేవైసీ నమోదులో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కాగా కొన్ని రోజుల క్రితం వరకు యాప్ సైతం మొరాయించడంతో ఇబ్బందులు తలెత్తాయి.

వారంలో పూర్తి చేయాలి



మండలంలో ఉపాధి హామీ కూలీల ఈ–కేవైసీ ప్రక్రియ వారం లోగా పూర్తి చేయాలని ఆదేశించాం. క్షేత్ర స్థాయిలో టీఏలు, ఎఫ్ఏల ద్వారా ఈ ప్రక్రియ కొనసాగుతోంది. పని అడిగిన వారందరికీ ఉపాధి పని కల్పిస్తాం. నకిలీ మస్టర్లకు తావు లేకుండా అర్హులైన కూలీలకు వంద రోజులు పని కల్పించేందుకు కృషి చేస్తున్నాం.

– రవి, ఏపీఓ

ఆటో డ్రైవర్ల హామీని విస్మరించిన ప్రభుత్వం



బాకీ కార్డులు పంపిణీ చేస్తున్న ఆటో యూనియన్ నాయకులు

సూర్యాపేటటౌన్ : ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ. 12వేలు చొప్పున ఇస్తామని చెప్పి సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీని విస్మరించారని ఆటో డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కల్నల్ సంతోష్ బాబు చౌరస్తాలో సూర్యాపేట ఆటో డ్రైవర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యానికి చేటు



అరెస్టయిన బీసీ సంఘం నాయకులు

భానుపురి : స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తూ నిరసన వ్యక్తం చేసేందుకు సిద్ధమవుతున్న బీసీ నేతలను అక్రమంగా అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చలమల్ల నర్సింహ అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అరెస్టు అయిన అనంతరం ఆయన మాట్లాడారు. బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక కొత్త బస్టాండ్ వద్ద ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియచేయడానికి సన్నద్ధం అవుతున్న సందర్భంగా బీసీ నాయకులను అక్రమంగా అరెస్టు చేశారన్నారు. అరెస్టయిన వారిలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శులు భూపతి నారాయణ గౌడ్, దాసరి వెంకన్నయాదవ్, కోడి లింగయ్యయాదవ్, జక్కుల రామచందర్ యాదవ్, గంగాధర జానకి రాములు ఉన్నారు.

సమాచార హక్కు.. సామాజిక బాధ్యత



ఆత్మకూర్(ఎస్) : సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపాల్ హరిప్రసాద్



సూర్యాపేట అర్బన్ : విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ శ్రీవాణి

ఆత్మకూర్(ఎస్) : ప్రతి పౌరుడు సమాచార హక్కును సామాజిక బాధ్యతగా స్వీకరించాలని నెమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మారం హరిప్రసాద్ తెలిపారు. శుక్రవారం కళాశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 2005లో సమాచార హక్కు చట్టం చేసిందన్నారు. ఈ చట్టం ద్వారా పౌరులు ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల నుంచి తగిన సమాచారం తీసుకునే అవకాశం కల్పించిందని తెలిపారు. ఎక్కడైనా కార్యాలయాల్లో అవకతవకలు జరిగినప్పుడు.. సమాచారాన్ని తీసుకునేందుకు ప్రతి పౌరుడికి హక్కు ఉందని పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగపడే అంశాలను మాత్రమే సమాచార హక్కు ద్వారా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కొంత మంది వ్యక్తులు వ్యక్తిగత అవకాశాల కోసం, అవసరాల కోసం చట్టాన్ని దుర్వినియోగం చేయడం దురదృష్టకరమని వెల్లడించారు. అనంతరం కళాశాల పౌరశాస్త్ర అధ్యాపకుడు అశోక్ మాట్లాడారు. చట్టం ఏర్పాటు నిబంధనలు వినియోగించే విధానాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గుణగంటి వెంకటేశ్వర్లు, దశరథ, బల్లెం లక్ష్మయ్య, నాగార్జున, లైబ్రేరియన్ గురువారెడ్డి, లింగయ్య, వెంకటేశ్వర్లు, సైదాచారి, మమత, సునీత పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు

సూర్యాపేట అర్బన్ : తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం సమాచారం హక్కు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీవాణి మాట్లాడారు. విద్యార్థులకు సమాచార హక్కు చట్టం ప్రాముఖ్యతను వివరించారు. ప్రజలు ప్రభుత్వ విభాగాల నుంచి ఎలా సమాచారం పొందవచ్చో తెలిపారు. పారదర్శకతతో కూడిన పరిపాలనలో ఆర్‌టీఐ పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్.మౌనిక, ఆర్ట్స్ డిపార్ట్‌మెంట్ పొలిటికల్ సైన్స్ అధ్యాపకురాలు ఎండీ నస్రిన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆర్ట్స్ హెచ్‌ఓడీ సుస్మిత, ఎన్‌సీసీ సీటీఓ డాక్టర్ డి.ప్రవళిక, తదితరులు పాల్గొన్నారు.

సామగ్రిని తీసుకెళ్లాలి

భానుపురి: వరి ధాన్యం కొనుగోళ్లకు ప్రభుత్వం తరఫున సెంటర్లను ఏర్పాటు చేయనున్న నిర్వాహకులు సంబంధిత సామగ్రిని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ యార్డు నుంచి తీసుకెళ్లాలని మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట, ఆత్మకూర్ (ఎస్), చివ్వెంల, పెన్‌పహాడ్ మండలాలతో పాటు మోతె మండలానికి చెందిన పీఏసీఎస్, ఐకేపీ, డీసీఎంఎస్, ఇతర ప్రభుత్వ కొనుగోలు సెంటర్ల నిర్వాహకులకు ప్యాడీ క్లీనర్లు, మ్యాచర్ మిషన్లు, టార్పాలిన్లు, ఎలక్ట్రానిక్ కాంటాలు శనివారం ఉదయం 8గంటల నుంచి అందుబాటులో ఉంటాయని తెలిపారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ఆత్మకూర్(ఎస్) : ఆత్మకూరు మండల పరిధిలోని ఆత్మకూర్, దాచారం, తుమ్మలపెన్‌పహాడ్, నంద్యాలగూడెం, నశీంపేట, బోట్య తండా గ్రామాలలో శనివారం ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ రాజేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతరాయానికి సహకరించాలని ప్రజలను కోరారు.

వాహనాల అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించొద్దు



కారు బ్లాక్ ఫిలిం అద్దాలను తీసేస్తున్న పోలీసులు

సూర్యాపేటటౌన్ : కారుల అద్దాలకు బ్లాక్ ఫిలిం వేయించడం మోటారు ట్రాన్స్‌పోర్ట్ చట్టరీత్యా విరుద్ధమని సూర్యాపేట పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం తనిఖీలు నిర్వహించి గుర్తించిన కార్లకు బ్లాక్ ఫిలిం తీయించినట్టు ఆయన తెలిపారు. బ్లాక్ ఫిలిం వెనుక నేర సంఘటనలు జరిగిన సందర్భాలు ఉన్నాయని, వీటిని నిర్మూలించడంలో భాగంగా సూర్యాపేట పట్టణ పోలీసులు, సూర్యాపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గుర్తించిన కార్లకు బ్లాక్ ఫిల్మ్‌ని తీసివేస్తున్నట్లు తెలిపారు. వాహనదారులు సహకరించాలని, ఎవరు కూడా బ్లాక్ ఫిలిం ఉపయోగించవద్దని కోరారు. ప్రతిఒక్కరూ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాలు, డ్రగ్స్ నియంత్రణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ ఎస్‌కె.యాకూబ్

నాగారం : సైబర్ నేరాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ ఎస్‌కె.యాకూబ్ అన్నారు. నాగారం మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో ప్రజలకు డ్రగ్స్, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, రోడ్డు ప్రమాదాల నివారణపై శుక్రవారం పోలీస్ కళా బృందంతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలు, డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాల నిర్మూలనకు పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు, వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రవీందర్, నరసింహారావు, కళాబృందం ఇన్‌చార్జ్ యల్లయ్య, గోపయ్య, సత్యం, గురులింగం, కృష్ణ, చారి, నాగార్జున, పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి దామోదర్ రెడ్డికి నివాళి



అర్వపల్లి : దామోదర్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



తుంగతుర్తిలో ఆర్డీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

అర్వపల్లి : మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి చిత్రపటానికి శుక్రవారం జాజిరెడ్డిగూడెం మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అనంతరం దామోదర్‌రెడ్డి కుమారుడు సర్వోత్తంరెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్, మొరిశెట్టి యోగి, కొప్పుల సోమిరెడ్డి, హరిప్రసాద్, మల్లయ్య, శ్రీనివాస్, నాగరాజు, వెంకన్న, యాదయ్య, రాజు, యాదయ్య, మహేష్, నరేష్, నవీన్ పాల్గొన్నారు.

నాగారం : మండల పరిధిలోని పస్తాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం తుంగతుర్తిలో మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సర్వోత్తంరెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్లకొండ వెంకన్న, పోగుల విక్రమ్, మద్దెల భద్రయ్య, మొగలగాని వెంకటయ్య, కడారి వీరాస్వామి, బొజ్జ మురళి, లోడే రవి, వడ్లకొండ మనోజ్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు ప్రారంభిస్తాం

మద్దిరాల : వరి పొలాలు కోతకు వస్తున్న సందర్భంగా గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తహసీల్దార్ అయేషా పర్వీన్ తెలిపారు. శుక్రవారం మద్దిరాల మండల కేంద్రంలోని మహిళా సామాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అనువైన స్థలాలను సిద్ధం చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనిషారూహి, ఏపీఎం శ్రీనివాస్, ఏఈఓ అయూషా, సీసీలు, మహిళా సంఘాల లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఒత్తిడితో అనారోగ్య సమస్యలు



అర్వపల్లి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న వైద్యసిబ్బంది



నాగారం జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ నాగరాజు

అర్వపల్లి : మానసిక ఒత్తిడితో అనేక అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని మండల వైద్యాధికారి డాక్టర్ భూక్యా నగేష్‌నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక పీహెచ్‌సీలో ప్రపంచ మానసిక దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ ఎం.బిచ్చునాయక్, డాక్టర్ సౌజన్య, నర్సింగ్ అధికారులు బోడ సునీత, మాధవి, చొక్కయ్య, అనూష, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహన

నాగారం : ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో మానసిక ఆరోగ్యం, పొగాకు రహిత ఆరోగ్య యువత అంశంపై మండల వైద్యాధికారి డాక్టర్ యనగందుల నాగరాజు శుక్రవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. పొగాకు వాడకం వల్ల నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, గొంతు క్యాన్సర్, గుండెపోటు, అధిక రక్తపోటు, అస్తమా, బ్రాంకైటిస్, దంత క్షయం వంటి వ్యాధులు సోకుతాయని అన్నారు. పొగాకులో ఉండే నికోటిన్ అనే రసాయనం వల్ల మానసిక, శారీరక ఆరోగ్యానికి హాని కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వరాచారి, హెల్త్ ఎడ్యుకేటర్ విమలమ్మ, నాగమ్మ, ఉపాధ్యాయులు సోమాచారి, సిద్ధిరంగాచారి, దీప, నిర్మల, వెంకన్న పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లలో జాప్యంపై నిరసన



చివ్వెంల : సూర్యాపేటలో ధర్నా చేస్తున్న న్యాయవాదులు



తిరుమలగిరిలో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

చివ్వెంల : 42శాతం బీసీ రిజర్వేషన్‌లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సూర్యాపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి కోర్టు ఎదుట రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల పట్ల రాష్ట్రపతి, గవర్నర్ సానుకూలంగా స్పందించి ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొంపెల్లి లింగయ్య, ప్రధాన కార్యదర్శి సుంకరబోయిన రాజు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కారణంగానే ఆటంకం..

సూర్యాపేట అర్బన్ : రాష్ట్రంలో 42శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకంగా బీజేపీ వ్యవహరిస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి విమర్శించారు. శుక్రవారం ఆయన జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని శాసనసభ బిల్లును ఆమోదించి గవర్నర్ వద్దకు పంపితే, కేంద్రంపై ఒత్తిడి తెచ్చి బిల్లును ఆమోదించడంలో రాష్ట్రం నుంచి ఉన్న కేంద్ర మంత్రులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు కేంద్రంపై ఎందుకు ఒత్తిడి తీసుకురాలేదని ప్రశ్నించారు. బలహీన వర్గాలకు రిజర్వేషన్లపై బీజేపీ కపట నాటకం ఆడుతోందని అన్నారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల జ్యోతి, మేకనబోయిన శేఖర్, నాయకులు వల్లపుదాస్ సాయికుమార్, చిట్లింకి యాదగిరి, మేరెడ్డి కృష్ణారెడ్డి, మేకనబోయిన సైదమ్మ, ఎస్‌కే ఖాజాబి, షేక్ జహంగీర్, పందిరి సత్యనారాయణ రెడ్డి, పాముల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు విధించిన స్టేను నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం పిలుపుమేరకు గురువారం తిరుమలగిరి మండల కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో పూలే–అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, సతీష్ కుమార్, కొత్తగట్టు మల్లయ్య, తన్నీరు రామ్ ప్రభు, శ్రీనివాస్, గిలకత్తుల రాము, హనుమంతు, ప్రవీణ్, నరసింహా రావు, ఎల్లంల యాదగిరి పాల్గొన్నారు.

అగ్రవర్ణాల కుట్రతోనే రిజర్వేషన్లపై స్టే

నూతనకల్ : బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించిన ప్రభుత్వంపై కుట్రపూరితంగానే కొంత మంది వ్యక్తులు కోర్టును ఆశ్రయించారని బీసీ సంఘం జిల్లా నాయకుడు పసుల అశోక్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కొంత మంది నాయకులు బీసీ రిజర్వేషన్ల బిల్లుకు వ్యతిరేకంగా వ్యవహరించడం విడ్డూరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేల్పుల రఘుయాదవ్, అశోక్, వీరన్న, సైదులు, దయాకర్, అవిలయ్య పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్, రాస్తారోకో

అర్వపల్లి : బీసీ రిజర్వేషన్ల అమలుపై హైకోర్టు స్టేను నిరసిస్తూ శుక్రవారం అర్వపల్లిలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ గైగుళ్ల నిరంజన్‌యాదవ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థలను బంద్‌చేయించి, హైవేపై రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెల్లి వీరయ్య, రామకృష్ణ, గణేష్, ఏకస్వామి, సతీష్, వెంకన్న, వినయ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

నాగారం : స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లను నిలిపివేస్తూ హై కోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం నాగారం ఎక్స్‌రోడ్డులోని సూర్యాపేట–జనగామ జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ గైగుళ్ల నిరంజన్, జేఏసీ నాయకులు బెల్లి వీరయ్య, సూర రామకృష్ణ, కొడారి సతీష్, కాసం సన్నీ, తొడుసు గణేష్, కాసం యాకస్వామి, వెంకన్న, అనంతోజు సందీప్, కొడారి వెంకన్న, బెల్లి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

తుంగతుర్తి : కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ వర్గాలను మోసం చేసిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఆరు గ్యారంటీలా పేరుతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ, రిజర్వేషన్ పేరుతో బీసీ వర్గాలను మోసం చేసిందని ఆరోపించారు. ఆయనతోపాటు రమేష్, శ్రీనివాస్, దాసు ఉన్నారు.



సూర్యాపేట అర్బన్ : మాట్లాడుతున్న నాగార్జునరెడ్డి



అర్వపల్లి : రాస్తారోకో చేస్తున్న నాయకులు



నాగారం : నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

ఎన్నికల్లో లౌకిక పార్టీలతో కలిసి పోటీచేస్తాం

పెన్‌పహాడ్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో లౌకిక పార్టీలతో కలిసి పోటీ చేస్తామని సీపీఎం సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యుడు వీరబోయిన రవి, సీపీఎం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సీపీఎం పెన్‌పహాడ్ మండల కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. 42శాతం బీసీ రిజర్వేషన్ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం గతంలో అసెంబ్లీలో చర్చ పెట్టిందని, ఆ సమయంలో అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయని గుర్తు చేశారు. మండలంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలకు పోటీ చేసి తీరుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రణపంగ కృష్ణ, పెన్‌పహాడ్ మండల కమిటీ సభ్యులు మడ్డి అంజిబాబు, ఇరుగు రమేష్, నెమ్మాది అడివయ్య, లక్కపాక ముత్తయ్య, లక్ష్మయ్య, రాములు, బొమ్మడి గోపిరెడ్డి పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు కొట్టుకపోయి రాకపోకలకు ఇబ్బందులు



వంతెన వద్ద డైవర్షన్ రోడ్డు కొట్టుకపోయి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న ప్రజలు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం–తుంగతుర్తి–నూతనకల్ మండలాల మధ్య తిమ్మాపురం నుంచి సంగెం వరకు నిర్మిస్తున్న రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా సంగెం వద్ద వాగులో తాత్కాలికంగా వేసిన డైవర్షన్ రోడ్డు వర్షాలకు కొట్టుకపోయి రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా కోడూరు–సంగెంల వద్ద వంతెనల నిర్మాణ పనులు చేపట్టారు. సంగెం వద్ద వాగులో వంతెన నిర్మించే ప్రదేశంలో తాత్కాలికంగా డైవర్షన్ రోడ్డు వేయగా వర్షాలకు ఈ రోడ్డు మొత్తం కొట్టుకపోయింది. దీంతో అప్పటి నుంచి రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే డైవర్షన్ రోడ్డు పనులను తిరిగి చేపట్టాలని, రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

పెన్‌పహాడ్: పెన్‌పహాడ్ మండల కేంద్రానికి చెందిన ఒగ్గు ఎల్లయ్య(36) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణలు వేర్వేరుగా పరామర్శించారు. ఎల్లయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఒగ్గు శంకర్, రవి, సైదులు, వీరయ్య, జాను, సైదులు, శ్రీను, నాగరాజు, రాములు, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

బంద్‌ను జయప్రదం చేయాలి

మునగాల : జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య పిలుపు మేరకు ఈనెల 14న నిర్వహించతలపెట్టిన విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్, బీసీ సేన జాతీయ ప్రధాన కార్యదర్శి నరాల రుక్మారావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం న్యాయమని తెలిపారు.